

# నవభూమి
# హైదరాబాద్

16 జూన్ ,2025 సోమవారం|పేజీలు:10

www.epaper.navabhoomi.in


# ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

- దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్
- ఆపరేషన్ కగార్ ను ఆపాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జూన్ 23న ఛలో రాజ్ భవన్ కార్యక్రమం
- ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి
- కేంద్ర ప్రభుత్వ నిత్యకృత్యాలకు వ్యతిరేకంగా ఉద్యమానికి పిలుపు
- వనరుల కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమ కార్యాచరణ
- "ఆపరేషన్ కగార్" అనేది అభివృద్ధి కాదని, దమనపూరిత చర్య అని విమర్శ
- శాంతి చర్చలకు కేంద్రం ఎందుకు వెనుకాడుతోంది?
- మావోయిస్టులతో చర్చలకు బదులుగా బలప్రయోగం
- మోడీ ప్రభుత్వ లక్ష్యం - ఖనిజ సంపదను అంబానీ, అదానీలకు కట్టబెట్టడమే?






**హైదరాబాద్ - జూన్ 15:(నవభూమి ప్రతినిధి )** దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే ఛత్తీస్ గఢ్ లో మావోయిస్టులు, అమాయక గిరిజనులపై క్రూర దాడులు జరిపి భయానక నరమేధాన్ని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నదని, ఈ నరమేధ చర్యలు వెంటనే ఆపాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం హిమాయత్ నగర్లనిఏఐవైఎఫ్రాష్ట్రకార్యాలయంసత్య నారాయణ రెడ్డి భవన్)లో జరిగిందఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలి మాట్లాడుతూ మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలన్నారు. అటవీ సంపద, ఖనిజాలు, వనరులు, భూమిని.... అంబానీ, అదానీ వంటి బడా కార్పొరేట్లకు అప్పగించే కుట్రలో భాగమే ఆపరేషన్ కగార్ అని వారు విమర్శించారు.ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం జరిపిన క్రూరమావో యిస్టుల హత్యలపైసుప్రీం కోర్టున్యాయమూర్తితో నిష్పక్షపాత విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

శాంతిభద్రతల సమస్యగా సృష్టించి బూటకపు ఎన్కౌంటర్లను చేస్తున్నదని అన్నారు. డెడ్లైన్ విధించి మావోయిస్టులు, ఆ సంస్థలను అంతం చేస్తామంటూ కేంద్రం ప్రకటించడం వెనుక ఆర్ఎస్ఎస్ రహస్య అజెండాను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నట్లు వారు ధ్వజమెత్తారు. ఇలాంటి భయానక దాడులను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక సమస్యగా పరిగణించి చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. శాంతిభద్రతల సమస్యగా చూడటం సరైంది కాదన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ప్రజలంతా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.మావోయిస్టులపై దాడుల పేరుతో ఆదివాసీలను చంపుతున్నారని విమర్శించారు. సంపదను బడాబాబులకు ఎలా కట్టబెట్టాలన్నదే మోడీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మావోయిస్టులను సాకుగా చూపి దాడులు చేస్తున్నదని అన్నారు. మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మావోయిస్టులతో చర్చలెందుకు జరపడం లేదని ప్రశ్నించారు. చర్చలు జరపకుండా వారిని చంపడం ఫాసిస్టు ప్రభుత్వ లక్షణమని విమర్శించారు. ఉగ్రవాదుల సమస్య పరిష్కారానికి పాకిస్తాన్తో సంప్రదింపులు జరుపుతున్న మోడీ ప్రభుత్వం రాజకీయ సమస్య పరిష్కారానికి మావోయిస్టులతో చర్చలెందుకు జరపడం లేదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పరిష్కారం కాకుంటే మావోయిస్టులు కాకుంటే మరో రూపంలో ప్రతిఘటన వస్తుందన్నారు. ప్రజాస్వామిక హక్కులను కాపాడుకోవడం కోసం ప్రజలు ముందుకొస్తారని చెప్పారు.అందుకే ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూన్ 23న అడవుల్లోని ఖనిజ సంపదను, వనరులను కార్పొరేట్లకు దోచిపెట్టే "ఆపరేషన్ కగార్"ను ఆపాలని,ఆదివాసీలపై దమనకాండను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఛలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు ప్రకటించారుఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ వెంకటేశ్వర్లు, నానబాల రామకృష్ణ, బిజ్జ శ్రీనివాసులు, టి. సత్య ప్రసాద్, పేరబోయిన మహేందర్, శ్రీమాన్, కొండల్, రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లంకి మహేష్, ఉపేంద్ర, సల్మాన్ బేగ్, శివ కుమార్, రాజేష్, మహమూద్, మాజీద్, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ విద్యలో
# డిజిటల్ విప్లవం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎన్జీవోతో ఎంఓయు కుదుర్చుకున్న రాష్ట్ర విద్యాశాఖ.
- ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సాంకేతిక
- బోధనకు ఏడు ప్రముఖ సంస్థల భాగస్వామ్యం
- ఎక్స్టెప్ ఫౌండేషన్: కృత్రిమ మేధ ఆధారిత బోధన 5,000 పాఠశాలలకు విస్తరణ
- మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు
- తెలుగు, ఇంగ్లీష్, గణితం బోధనపై దృష్టి
- నందన్ నీలేకణి నేతృత్వంలోని సంస్థతో భాగస్వామ్యం





**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 15:**ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ఎం ఓ యుకుదుర్చుకున్న రాష్ట్ర విద్యాశాఖ. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలను అందించనున్న ప్రభుత్వం.ఇందుకు నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్? పాండే అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్?దార్ నిర్వహిస్తున్న పైజామ్ పౌండేషన్, సఫీనా హుస్సేన్ అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో ఈరోజు ఎం ఓ యు కుదుర్చుకున్న రాష్ట్ర విద్యాశాఖ.దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పేరొందిన సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని భావిస్తున్న ప్రభుత్వం.రాష్ట్రంలో విద్యా నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు వస్తున్న వివిధ సంస్థలు. నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ప్లాట్ ఫారమ్‌తో 540 పాఠశాలలలో పని చేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5,000కి పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్? భాషలతో పాటు మ్యాథ్స్ బేసిక్స్?ను ఈ సంస్థ అందిస్తుంది. ఫిజిక్స్ వాలా ఇంటర్ విద్యార్థులకు నీట్, జేఈఈ, క్లాట్ పరీక్షలకు సన్నద్ధులను చేస్తుంది. పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల దృక్కోణంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తుంది.ఖాన్ అకాడమీ రాష్ట్రంలో 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా వీడియో ఆధారిత (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) శిక్షణను అందజేస్తుంది.డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలో ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి క్లాస్ 12 వరకు విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది.పై జామ్ ఫౌండేషన్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్ కంప్యూటేషనల్ థింకింగ్ పై శిక్షణను అందిస్తుంది. ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు , బాలికల అక్షరాస్యత విద్యా అవకాశాలను మెరుగుపరుస్తుంది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ స్పెషల్ సెక్రటరీ హరిత, ఎక్స్టెప్ ఫౌండేషన్ సీఈవో జగదీష్ బాబు, ప్రజ్వల ఫౌండేషన్ చీఫ్ డా.సునీతా కృష్ణన్, ఫిజిక్స్ వాలా కో-ఫౌండర్ ప్రతీక్ మహేశ్వరి, ఖాన్ అకాడమీ ఇండియా ఎండీ స్వాతి వాసుదేవన్ , పైజామ్ పౌండేషన్ ఫౌండర్ షోయబ్ దార్ , ఎడ్యుకేట్ గర్ల్స్ సిఈవో గాయత్రి నాయిర్ లోబో, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ప్రజల హక్కులు కాపాడాలి

- దేశ ప్రయోజనమే పరమావధి కావాలి ఇఫ్లూ వీసీ రాజారావు పిలుపు
- జర్నలిస్టులు, విద్యావేత్తలు కలసి పనిచేయాలి
- జాతీయ విద్యావిధానం అమలుకు బాధ్యత తీసుకోవాలి
- వర్కింగ్ జర్నలిస్టుల జాతీయ సదస్సులో వక్తలు
- జర్నలిస్టు అవార్డు అందుకున్న ఎన్ఎస్ రావు



7



# ఘనంగా ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

6

# చిన్నారుల ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### ఆదరణ ఫౌండేషన్, రాందేవ్ హాస్పిటల్ సంయుక్త కార్యాచరణ





**కూకట్‌పల్లి, జూన్ 15, (నవభూమి ప్రతినిధి) :** ఒక్కటినుంచి 16 ఏళ్ల లోపు చిన్నారుల కోసం ఆదరణ ఫౌండేషన్, రాందేవ్ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఆదివారం జరిగిన ఈ శిబిరంలో చిన్నారులు హాజరై వైద్య సలహాలు, పరీక్షల సేవలు పొందారు. ఈ కార్యక్రమాన్ని రాందేవ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, డాక్టర్ లక్ష్మీ కమలాకర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాందేవ్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు మాట్లాడుతూ...చిన్న వయసులోనే ఆరోగ్య పరీక్షల ద్వారా రోగాలను ముందుగానే గుర్తించి నివారించొచ్చని తెలిపారు. ఈ శిబిరంలో జనరల్ హెల్త్ స్క్రీనింగ్, ఐ చెకప్, రక్తపరీక్షలు వంటి సేవలు ఉచితంగా అందించారని పేర్కొన్నారు..ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ అరగెల రఘునాథ్ బాబు మాట్లాడుతూ, వైద్య రంగంలో రాందేవ్ ఆస్పత్రి చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. డాక్టర్ సునీత, డాక్టర్ శృతి, డాక్టర్ మణి, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సుమిత్ర, కల్పన మంతెన, లీలా సృజన లాంటి వైద్యులు శిబిరంలో సేవలందించారు. కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ కోశాధికారి భానువర కుమార్, ప్రధాన కార్యదర్శి పి. మేరీ జోన్స్, ఎ. అనిషా, ఎ. సన్నీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు చక్కటి వేదిక కేఫ్ స్టోరీ నిలవాలి: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్– జూన్ 15:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ సుచిత్రా చౌరస్తాలో బిఆర్ఎస్ యూత్ నాయకులు కెజి.గిరి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేఫ్ స్టోరీ ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కుత్బుల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ కె.ఎం.గౌరిష్గారిత ోకలిస ి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతీరోజు చక్కటి శు భారంభానికి వేదిక కేఫ్ స్టోరీ నిలవాలని, మధురమైన కాఫీ %ঙ% స్నాక్స్ ను వినియోగదారులకు అందిస్తూ దినదినాభివృద్ధి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, రాజు ఎషబోయిన తదితరులు పాల్గొన్నారు.





# వైద్యవృత్తికి గౌరవమైన స్థానం

### బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు





**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 15:** వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని, డాక్టర్స్ కు సమాజంలో ఒక ప్రత్యేకమైన,గౌరవప్రదమైన స్థానం ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.డాక్టర్లను దేవుడితో సమానంగా పోల్చుతారని, భావిస్తారని వ్యాఖ్యానించారు.సుమన్ టీవీ ఆధ్వర్యాన ఆదివారం హైటెక్స్ నోవాటెల్ హోటల్‌లో ఏర్పాటైన ఒక కార్యక్రమంలో సుమారు 500 మంది ప్రముఖ డాక్టర్లను సన్మానించారు.ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తదితర ప్రముఖులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర ఏర్పాటుకు ముందు వైద్య రంగం వెనుకబడి ఉండేదని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి బాగా అభివృద్ధి చేశారన్నారు.జిల్లాకొక వైద్య, నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేయడమే కాక హైదరాబాద్, వరంగల్ నగరాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ నిర్మించడం జరిగిందని తెలిపారు.అంతకు ముందు తెలంగాణ విద్యార్థులు ఎంబీబీఎస్ చదవడానికి రష్యా, చైనా, ఉక్రెయిన్,పిలీప్పీన్స్, వియత్నాం తదితర దేశాలకు వెళ్లేవారని.. కేసీఆర్ తీసుకువచ్చిన సంస్కరణలతో వైద్య విద్య గతంలో కన్నా బాగా అందుబాటులోకి రావడంతో విదేశాలకు వెళ్లే వారి సంఖ్య తగ్గిందని ఎంపీ రవిచంద్ర వివరించారు.కేసీఆర్ మార్గదర్శనంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ రావు ఆస్పత్రులలో మౌలిక సదుపాయాలను బాగా అభివృద్ధి చేశారని,బస్తీ దవఖానాలను పెద్ద సంఖ్యలో నెలకొల్పడం జరిగిందన్నారు.అలాగే ఫార్మా రంగం కూడా బాగా అభివృద్ధి చెందిందని, దేశానికి, ప్రపంచానికి అవసరమయ్యే మందులలో 50 శాతంపైగా ఇక్కడే నుంచే ఎగుమతి అవుతున్నాయని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ కిట్,అమ్మ ఒడి కార్యక్రమాల ద్వారా మాతాశిశు సంరక్షణకు ప్రాధాన్యతనిచ్చారని,డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని కొనసాగిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడడం జరిగిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.కరోనా మహమ్మారిని తరిమేసిన కోవాగ్జిన్ హైదరాబాద్ శివార్లలోని జినోమ్ వ్యాలీలోనే ఉత్పత్తి అయ్యిందని, ఇందుకు కృషి చేసిన వారిని ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా వచ్చి అభినందించడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.కేసీఆర్ హయాంలో పలు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ ప్రారంభమయ్యాయని, వైద్య సహాయం కోసం దేశ విదేశాల నుంచి కూడా పేషెంట్లు రావడంతో హైదరాబాద్ మెడికల్ టూరిజం హబ్ గా మారిందని ఎంపీ రవిచంద్ర వివరించారు.తన కూతురు గంగాభవాని కూడా గైనకాలజిస్టు అని, క్యాన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంతో ఆ వ్యాధి నివారణకు తన వంతు కృషి చేస్తుండడం అభినందనీయమన్నారు.

సుమన్ టీవీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి హాజరైన తన కూతురు డాక్టర్ గంగాభవానిని మాజీ మంత్రి హరీష్ రావు సన్మానించి అభినందించడం జరిగిందని, ఇందుకు ఫాదర్స్ డే సందర్భంగా గర్విస్తున్నానని ఎంపీ రవిచంద్ర చెప్పారు.రోగులకు తమ వంతు విశేష సేవలందిస్తున్న 500మంది వైద్య నిపుణులను గుర్తించి వారిని సన్మానించడం,ఇంతమంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సుమన్ టీవీ ఛైర్మన్ సుమన్ అభినందనీయులని ఎంపీ రవిచంద్ర అన్నారు.

ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇక ముందు కూడా మరెన్నో ఏర్పాటు చేస్తూ సుమన్ టీవీ వీక్షకులు,ప్రజల అభిమానాన్ని చూరగొంటూ దినదినాభివృద్ధి చెందాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ.విఠల్ తో కలిసి వైద్య నిపుణులను సన్మానించి జ్ఞాపికలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా రవిచంద్ర, నారాయణ,విఠల్ లను సుమన్ శాలువాలతో సత్కరించారు.

### హాట్రిక్ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ

# ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటా

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ - జూన్ 15:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ ఎం.ఎన్.రెడ్డి నగర్ కాశీ విశ్వేశ్వర ఆలయ కమ్యూనిటీ హాల్ నందు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో హ్యాట్రిక్ విజయంతో మూడవసారి ఎమ్మెల్యేగా గెలిచిన కెపి.వివేకానంద్ ని సన్మానిస్తూ సన్మాన సభ" ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ నికార్యక్రమనిర్వాహకులు గజమాలతో సత్కరించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మాట్లాడుతూ.గత రెండు పర్యాయాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమాన్ని చూసి నిండు మనసుతో నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా రుణపడిఉంటానన్నారు.కార్యక్రమంలో భాగంగా కాలనీలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం పునః నిర్మాణ పనులకు ముందుకు వచ్చి తమ తోడ్పాటునందిస్తున్న దాతలను ఎమ్మెల్యేచేతులమీదుగా సత్కరింపచేశారు.ఈ కార్యక్రమంలో ఎం. ఎన్. రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు టెంపుల్ కమిటీ చైర్మన్ ఎస్. గోవర్ధన్ రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి భరత్, దేవాలయ ప్రధాన కార్యదర్శి శివరాం రెడ్డి, కోశాధికారి రాము, కాలనీవాసులు లక్ష్మీ మోహన్, మోహన్ రావు, సంజీవరావు, చంద్రారెడ్డి, హరికృష్ణ, కిరణ్ కుమార్, బాల శ్రీనివాసమూర్తి, చంద్రశేఖర్, నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, కాలే నాగేష్, జ్ఞానేశ్వర్ముదిరాజ్, సమ్మయ్య నేత, సంపత్ గౌడ్, బాల మల్లేష్, ఆటో బలరాం, విజయ్ హరీష్, మహిళా నాయకురాలు ఇంద్రా రెడ్డి, శ్రీదేవి రెడ్డి, కల్పన తదితరులు పాల్గొన్నారు.



## శిల్పకళకు ఆధ్యుడు విశ్వకర్మ: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ – జూన్ 15:(నవభూమి ప్రతినిధి)** సూరారం కాలనీ డివిజన్ సూరారం గ్రామంలోని విశ్వకర్మ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన విరాట్ విశ్వకర్మ భగవాన్ విగ్రహాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విశ్వకర్మ ప్రాచీన శిల్పకళకు ఆధ్యుడని అన్నారు. ప్రతీ సంవత్సరం విశ్వకర్మ జయంతి కుత్బుల్లాపూర్లోఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ జి. హేమలతా సురేష్ రెడ్డి,విశ్వకర్మ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందం, పోచమ్మ దేవాలయం చైర్మన్ ఎస్.జీవన్ రెడ్డి, శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షులు పి.కృష్ణమాచారి, కార్యనిర్వహాక అధ్యక్షులు కమ్మరి లక్ష్మణా చారి, సమ్మి రెడ్డి, వాసుగుప్త, పెంటాచారి, సోమచారి,రామాచారి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కనకచారి, కస్తూరి బాల్ రాజ్, కమలాకర్, ఏవీ శేషా చారి, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.

## మల్లుభట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కర్క నాగరాజు

**కూకట్‌పల్లి, జూన్ 15, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గం ఐఎన్టీయూసీ అధ్యక్షుడు, గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్క నాగరాజు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారి నివాసమైన ప్రజాభవన్‌లో మంత్రి విక్రమార్కను కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మల్లుభట్టి విక్రమార్క సమాజం కోసం చేస్తూ వచ్చిన సేవలను కర్క నాగరాజు ప్రశంసించారు. కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు అధ్యక్షులు జి. చెన్నయ్య, రమేష్ పాటిల్, కర్క మహేష్, జక్కుల అశోక్, జగన్, సదా మహేష్ తదితరులు పాల్గొన్నారు.





### భారత రాజ్యాంగ రక్షణకు

# ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

## సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు











**అల్వాల్ , నవభూమి ప్రతినిధి , జూలై 15:** రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సీనియర్ జర్నలిస్ట్ లోటుకుంట జ్ఞానమాల కమిటీ సభ్యులు అస శ్రీరాములు చెప్పారు. ఆదివారం లోతుకుంటలో అంబేద్కర్ విగ్రహానికి 119 వ వారం కార్యక్రమంలో భాగంగా విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిష్ట రాజ్యాంగం అందించినందువలన దేశ సమైక్యత, సమగ్రతకు దోహదపడుతుందని పటిష్ట రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు.యాప్రాల్ లో 74 వ వారం జ్ఞానమాల ఆదివారము యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో 74 వ జ్ఞానమాల కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో వై పి నరసింహ రాచ దయానంద్ బురక కృష్ణ ఆలూరి రామచందర్ ప్రేమ్ కుమార్ కే గోపాల్, మాలరాజు ఆలూరి సూర్య కుమార్ రామ గళ్ళ సూరి రాచ రవి గాలం కృష్ణ దుంపల నర్సింగ్ రావు బిక్షపతి తమిళ్ బ్రదర్ ఇంకా మహిళా మణులు పాల్గొని జ్ఞానమాల కార్యక్రమం విజయవంతం చేశారు వారందరికీ అంబేద్కర్ సంఘము తరపున ధన్యవాదములు తెలిపారు.కౌకూర్ లో 73 వ వారం జ్ఞానమాల ఆదివారం మచ్చ బంగారం 133 డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 73వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ మహిళా నాయకురాలు శ్రీమతి జక్కుల భాగ్యమ్మ. హీరేఖర్ మంగ. డి నాగమణి .కే పద్మిని. బి కోమల. లత మాన్. మహనీయులకు పూలమాలంకరణ చేయగా. (జేబీఎస్) సలహాదారులు సీనియర్ అంబేద్కర్ వాదులు జిపి శ్యామ్ రావు. డిఎం శ్యామ్ రావు. (జేబీఎస్) ఉపాధ్యక్షులు గుమ్మడి బాల నరసింహ. ట్రెజరర్ మేకల రమేష్. పేరుపల్లి సత్యనారాయణ. పేరు పల్లి రాజేష్. తుమ్మల నర్సింగరావు. వై రవి. మొదలగువారు పాల్గొని ఈరోజు కార్యక్రమాన్ని జై భీమ్ నినా దాలతో ఘనంగా నివాళు లర్పించారు.లాలాపేట చింతల్ బస్తీలో 207 వ వారం జ్ఞానమాల తార్నాక లాలపేట చింతల్ బస్తీలో ప్రతి ఆదివారం నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తూ జ్ఞానమాల కార్యక్రమాన్ని 207 వ నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఎం రాజయ్య టీ లక్ష్మణ్ గూడ నర్సింగ్ రావు గూడ యాదగిరి ఆనంద్ వి మల్లేశం ఎండి అప్సర్ బాయ్ పి నర్సింగరావు ఎల్ భాస్కర్ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.మల్కాజ్గిరి చింతల్ బస్తీలో 23 వ వారం జ్ఞానమాల జ్ఞానమాల సమర్పించిన జామ్ బాబు ప్రతి ఆదివారం నిర్వహించే జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా విజయవంతంగా 23వ వారం చింతల్ బస్తీ, మల్కాజిగిరిలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రపంచ మేధావి భారతరత్న, భారత రాజ్యాంగ పితామహుడు, బడుగు బలహీన వర్గాల బ్రతుకు ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి జ్ఞానమాల సమర్పించిన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉపేందర్, లక్ష్మీ ఆనంద్,నీలం సతీష్, నర్సింగరావు, కుమారస్వామి, కన్నయ్య, పటేల్ బాబురావు,రాజయ్య, రామ్మోహన్ గణేష్, రాజు,జస్వంత్, అర్జున్,మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్క్ ధర్నాను జయప్రదం చెయ్యండి

◆ **అఖిలపక్ష నాయకుల పిలుపు**

**షాపూర్‌నగర్ నవభూమి ప్రతినిధి**ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా ఈ నెల 17జూన్ నిర్వహించే ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చెయ్యాలని నేడు షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో వామపక్ష పార్టీల నాయకులు గోడపత్రికను విడుదల చెయ్యడం జరిగింది.సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్,జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ ఏసురత్నం,సిపిఎం మండల కార్యదర్శి లక్ష్మణ్,సిపిఐ ఎమ్ ఎల్ నాయకులు అనురాధ,శివబాబు, మాస్ లైన్ కార్యదర్శి ప్రవీణ్,సిపిఎం నాయకులు అంజయ్య,నత్యం,స్వాతిలుతదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మావోయిస్టు లను ఏరివేత పేరుతో చంపుతాం అని బహిరంగాగా ప్రకటించడం రాజ్యాంగం కల్పించిన మనిషి జీవించే హక్కును కాలరాయడమేనని,చర్చలుజరుపడానికి సిద్ధం అని ప్రకటించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమాని,ఇతర దేశాలతో చర్చలు జరుపడానికిసిద్దమైనప్రభుత్వం,స్వంత పౌరులతో చర్చలు జరపకపోవడం బీజేపీ దుర్నితిని తెలియచేస్తుందని, ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టు లను అంతం అనే పేరుతో ఖనిజాలను అడవులను కార్పొరేట్ సంస్థలకు ధరదత్తం చెయ్యదేమనని పర్యావరనం ను కాపాడుకోవాలంటే ఆపరేషన్ కాగార్ ను ఆపాల్సిందే నని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలాని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నర్సింహారెడ్డి,వంశీ, జంబూ,లక్ష్మి,సిపిఎం నాయకులు శ్రీను,కరుణాకర్,ఎమ్ డి బాషా తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యను అందించి మన్ననలు పొందాలి

### మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్

**అల్వాల్, నవ భూమి ప్రతినిధి ,జూన్ 15 :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి మన్ననలను పొందాలని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ పేర్కొన్నారు. ఆదివారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధి గోపాల్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కిడ్జీ స్కూల్ కి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పాఠశాలలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు అర్హులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించి విద్యార్థులకు మంచి విద్యను అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం డి రావిరాజు, జి లక్ష్మీనారాయణ, డి శ్రీనివాసులు, బి రాజు, రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జనార్ధన్, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భాసర వద్ద గోదావరి నదిలో స్నానానికి వెళ్ళిన ఐదుగురు కుత్బుల్లాపూర్ యువకులు మృతి

### మృతులంతా హైదరాబాద్‌కు చెందిన స్నేహితులుగా గుర్తింపు



**కుత్బుల్లాపూర్ - జూన్ 15:(నవభూమి ప్రతినిధి)** ఈత రాకపోవడం.వీళ్ళు వెళ్ళిన చోట నీళ్లు లోతుగా ఉండటం వల్లే అందులో మునిగిపోయి మృతి చెందినట్లు సమాచారం.మృతులు అంతా కూడా కుత్బుల్లాపూర్ పరిసర ప్రాంతాలవాసులు ఇవ్వడంతో కుత్బుల్లాపూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి

# ప్రజల అండగా ఉంటా : మాజీ కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ - జూన్ 15:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలో షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ తన రోజువారి కార్యాచరణంలోభాగంగానియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం ప్రజల నుండి వచ్చిన ఆహ్వానాలు, వినతిపత్రాలుస్వీకరించిసానుకూలంగా స్పందించారు. కూన శ్రీశైలం గౌడ్ గ ప్రత్యేక చొరువతో జోఫ్లో కంపెనీ కార్మికుల పలు సమస్యలు పరిష్కారమైన సందర్భంగా జోఫ్లో యూనియన్ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సన్న బియ్యం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు,రాజీవ్ యువ వికాస్ పథకాల ద్వారా ప్రజలకుఎంతోమేలుజరుగుతుందన్నారు. పేదల ఆకలి తీర్చే ఏకైక ప్రభుత్వం ఈ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని గుర్తు చేశారు.సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజల అభివృద్ధి, ప్రజల సంక్షేమనికి పెద్దపీట వేశారనికొనియాడారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..



# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం పర్చుకోవాలి

◆ మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్

**కుత్బుల్లాపూర్ - జూన్ 15:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ లో 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు రిచ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారు, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ , మాజీ కార్పొరేటర్ రవి కిరణ్ పాల్గొనిప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాంపులో పలు రకాలైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. అలాగే ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న రిచ్ హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, 191 ఎన్టీఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ నర్సింహా నాయక్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, జాయింట్



సెక్రటరీ ఉపేందర్, ట్రెజరర్ మోహన్, 191 ఎన్టీఆర్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, కాలనీ వసూలు మల్లారెడ్డి, బ్రహ్మచారీ, పూర్ణ, ప్రదీప్, మహేందర్, ఆనంద్, జితేందర్ కార్పొరేషన్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సుమన్ టీవీ బిగ్గెస్ట్ డాక్టర్స్ అవార్డ్స్ 2025

◆ రాందేవ్ రావు హాస్పిటల్‌కు చెందిన ఐదుగురు వైద్యులకు వివిధ విభాగాల్లో పురస్కారాలు

◆ 52 ఏళ్ల సేవలకు గుర్తింపునకు డాక్టర్ కరుణాకర్‌కు అవార్డ్

◆ ప్రొ. డాక్టర్ ఛాయాదేవి సేవలకు ఘన గుర్తింపు

**కూకట్‌పల్లి, జూన్ 15, (నవభూమి ప్రతినిధి) :** ఆరోగ్య రంగంలో విశిష్ట సేవలందించిన వైద్యులను గుర్తించి సత్కరించేందుకు సుమన్ టీవీ ఆధ్వర్యంలో బిగ్గెస్ట్ డాక్టర్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమం ఆదివారం హైటెక్స్ లో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో నగరానికి చెందిన ప్రముఖ రాందేవ్ రావు హాస్పిటల్‌కు చెందిన ఐదుగురు వైద్యులు వివిధ విభాగాల్లో పురస్కారాలు అందుకున్నారు.52 ఏళ్ల సేవలకు గుర్తింపు కు గా డాక్టర్ కరుణాకర్ కు అవార్డ్...ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కరుణాకర్ కరంచెట్టి వైద్య రంగంలో 52 సంవత్సరాల అనుభవంతో పాటు దేశరక్షణ సేవలకూ తోడ్పడినందుకుగాను ఈ అవార్డుకు ఎంపికవ్వడం గర్వకారణమని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. ఆసుపత్రిలో అభివృద్ధికి కీలకంగా పనిచేసిన ఆయనకు సత్కారం అందించడం ఆనందదాయకమని తెలిపారు.ప్రొ. డాక్టర్ ఛాయాదేవి సేవలకు ఘన గుర్తింపు...గైనకాలజీ విభాగం హెడ్ డాక్టర్ కే ఛాయాదేవికి అవార్డు లభించడం గొప్ప విషయమని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. తన సేవా కాలంలో ఒక లక్ష యాభై వేలకుపైగా ప్రసూతి ఆపరేషన్లు నిర్వహించిన డాక్టర్ ఛాయాదేవి ప్రస్తుతం ఉచిత మోనోపాజ్ క్లినిక్, సర్వైకల్ క్యాన్సర్ పై హెచ్‌పివి టెస్టింగ్, ఫ్రీ వ్యాక్సినేషన్, రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా డాక్టర్ రవికుమార్ సుంకర (జనరల్ లాప్రోస్కోపిక్ సర్జన్), డాక్టర్ రాజేష్ సుంకర (ఆర్థో %డ% జాయింట్ రిప్లేస్‌మెంట్ స్పెషలిస్ట్), డాక్టర్ సూర్య కళ (జనరల్ ఫిజీషియన్ %డ% డయాబెటాలజిస్ట్), డాక్టర్ స్వాతి రెడ్డి (ఎమర్జెన్సీ



వైద్య నిపుణురాలు) లకు కూడా ఇతర అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి సీఈఓ డాక్టర్ యోబు మాట్లాడుతూ....అవార్డులు అందుకున్న ప్రతి వైద్యుడికి విక్రమ్ రాందేవ్, మీరా రావు, అపర్ణా రావు, ప్రశాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారని తెలిపారు.

# కేంద్రంలో మోడి ప్రభుత్వం ఎన్నో విజయాలు: అసెంబ్లీ కన్వీనర్ శేఖర్

■ ప్రపంచ దేశాలే భారత దేశం వైపు: మోడి మార్క్



**కుత్బుల్లాపూర్ - జూన్ 15:(నవభూమి ప్రతినిధి)**నిజాంపేట భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేటలో కార్యకర్తల, విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం భారత ప్రధాని నరేంద్ర మోడీ సారద్యంలో,కేంద్రం లో బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ 11 సంవత్సరాల కాలంలో సాధించిన ఎన్నో విజయాలు, మరియు పర్యావరణ పరిరక్షణ పరిరక్షణకై వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్ , కో కన్వీనర్ శివాజీ ముఖ్య అతిదులు పాల్గొని దిశా నిర్దేశం చేస్తారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కప్పుడు భారతదేశ పరిస్థితులు వేరు ఇప్పుడు పరిస్థితులు వేరు నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ఈ 11 ఏళ్ల పాలనలో అనేక ఆర్థిక సంస్కరణలు మౌలిక సదుపాయాల విస్తరణ డిజిటల్ ప్రజా సేవలు, మేక్ ఇన్



ఇండియా, డిజిటల్ ఇండియా , జమ్ము కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ పౌరసత్వ సవరణ చట్టం జిఎస్టి బ్యాంకుల విలీనం వంటి ఎన్నో సంస్కరణల ద్వారా నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో అతి శక్తివంతమైన దేశంగా ఏర్పడి వికసిత్ భారత్ వైపు ప్రయాణం చేస్తుందని దానికి నిదర్శనమే 4.2 రిలియన్ జిడిపి తో భారతదేశం జపాన్ ను అధికమించి ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ప్రజా సంక్షేమంతో పాటుగా దేశ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ 11 ఏళ్ల మోది పాలనలో ఉగ్ర దాడికి ప్రతీకారంగా సర్జికల్ స్ట్రైక్ అదే విధంగా ఏప్రిల్ 22న పహాల్గంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకరంగా మోడీ సర్కార్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ని పెంచి పోషిస్తున్న ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడమే కాకుండా తన రాజకీయ చతురత తో ప్రపంచ దేశాలను భారతదేశం మద్దతుగా కూడగట్టడం జరిగిందని ప్రస్తుతం భారతదేశ రాజకీయాలలో నరేంద్ర మోడీ కి ముందు నరేంద్ర మోడీ తర్వాత విధంగా పాలన కొనసాగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి





**కుత్బుల్లాపూర్ - జూన్ 15:(నవభూమి ప్రతినిధి)**నియోజక వర్గం పరిధిలో దేవేందర్ నగర్ లో క్రికెట్ మ్యాచ్ టోర్నమెంట్ను ప్రారంభించిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో భరత్ కుమార్, మధు, శ్రీను, రాజు, టోర్నమెంట్ కెప్టెన్ నాగరాజు, బాలాజీ, రమేష్ నాయక్, రాము, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ - జూన్ 15:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నికార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు

## శామీర్‌పేట ఉర్సు ఉత్సవంలో మాజీ మంత్రి మల్లారెడ్డి

**శామీర్‌పేట, జూన్ 15 (నవభూమి ప్రతినిధి) :** మేడ్చల్ నియోజకవర్గం శామీర్‌పేట మండల కేంద్రంలోని హజరత్ సయ్యద్ జలాల్ ఊద్దీన్ ముల్తాని రెహ దర్గా ఉర్సు ఉత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు మల్లారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సరసం మోహన్ రెడ్డి, గుర్క కుమార్ యాదవ్, నాయకులు హరి మోహన్ రెడ్డి, ఐలయ్య యాదవ్, చాంద్ పాషా, వంగ వెంకట్ రెడ్డి, ఎండి.ఇర్ఫాన్, వంగ భూమి రెడ్డి, దాసరి బాబు, పలువురు ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు పనులను అధికారులతో కలిసి, పరిశీలించిన మాజీ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్



**ఘట్కేసర్ - జూన్ 15:(నవభూమి ప్రతినిధి ):**మున్సిపల్ పట్టణం అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా 30 కోట్ల నిధులతో నిర్మిస్తున్న రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ , మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఘట్కేసర్ మున్సిపల్ కి 30 కోట్ల నిధులు మంజూరు అవ్వడం సంతోషంగా ఉందన్నారు. పట్టణం పరిధిలో 100 ఫీట్ల రోడ్డు అదేవిధంగా సెంటర్ లైటింగ్‌తో అతి త్వరలోప్రారంభంఅవుతుంది అని తెలుపుతూ రానున్న రోజుల్లో ఘట్కేసర్ అభివృద్ధిలో ముందుకు వెళ్లేందుకు మా వంతు కృషి ఎల్లప్పుడు ఉంటుంది అని అంతే కాకుండా మీ ప్రజల అందరి సహకారం కావాలని కోరుతూ, జెర్మనీ టెక్నాలజీ తో రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయని అతి త్వరలో రోడ్డు మధ్యలో డివైడర్ సైతం ఏర్పాటు చేసి విద్యుత్ కాంతులతో ఘట్కేసర్ మున్సిపల్ పట్టణం ముస్తాబు అవుతుంది అని కమర్షియల్ లో వ్యాపారం చేసుకునే వారికీ మంచి గా వ్యాపారం ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్ , డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు మొయినార్టీ అధ్యక్షుడు ఫరూక్ యాదవ్ రెడ్డి హెచ్ఆ రైట్ డిసి ఇంజనీర్ డిపార్ట్మెంట్ వారు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ధేశించిన గడువులోగా భూ సమస్యల పరిష్కారం

- ◆పదేళ్లలో పడ్డ గోసను రెవెన్యూ సదస్సుల్లో ఆవేదనతో రైతులు చెప్పుకుంటున్నారు
- ◆7,578 రెవెన్యూ సదస్సుల్లో 4.61 లక్షల దరఖాస్తులు స్వీకరణ
- ◆ఐదు నక్షా గ్రామాల్లో శరవేగంగా భూ సర్వే
- ◆ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ నవ భూమిప్రతినిధి జూన్ 15 :** రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై రైతులు చేసుకున్న దరఖాస్తులను నిర్ధేశించిన గడువులోగా పరిష్కరించాలని రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల 3వ తేదీ నుంచి హైదరాబాద్ జిల్లా మినహా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఇప్పటి వరకు 561 మండలాల్లో 7,578 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ సదస్సుల్లో 4.61 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈసదస్సులు ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మానవతా దృక్పథంతో వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణపై అధికారులతో ఆదివారం నాడు సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఆగస్టు 15వ తేదీనాటికి అన్ని భూ సమస్యలను పరిష్కరించాలని ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. గత పదేళ్ల కాలంలో భూ సమస్యలకు సంబంధించి రైతులు ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. ధరణి చట్టం వచ్చాక తమ ప్రమేయం లేకుండానే రైతులు భూ సమస్యల్లో చిక్కుకున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన రెవెన్యూ యంత్రాంగం ధరణి కారణంగా ఉత్సవ విగ్రహాల్లా మారిపోయారు. ప్రతిదానికి కోర్టు మెట్లు ఎక్కడమేతప్ప రైతుకు మరోదారి లేకుండా పోయింది. దాదాపు గత రెండు నెలలుగా భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో దాదాపు 50 ప్రాంతాల్లో తాను స్వయంగా పాల్గొనడం జరిగిందని, ఆసదస్సుల్లో రైతులు తమ గోసను ఆవేదనతో చెప్పుకోవడం తనను ఎంతో బాధకు గురిచేసిందన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టాన్ని క్షేత్రస్థాయిలో పకడ్బందీగా రైతులకు మేలు చేసేలా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు.

శరవేగంగా భూ సర్వే:రాష్ట్రంలో తరతరాలుగా సర్వే చేయని లేదా సర్వే రికార్డులు లేని ఐదు నక్షా గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన భూసర్వే శరవేగంగా సాగుతోందని మంత్రి పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో నక్షా గ్రామాలను గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సర్వే చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 413 నక్షా గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా గత నెల మూడవ వారం నుంచి సర్వేను ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పైలెట్ గ్రామాలుగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్‌లో 422 ఎకరాలకు 337 ఎకరాల్లో సర్వే పూర్తయిందన్నారు.

జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) గ్రామంలో 626 ఎకరాలకు 269 ఎకరాలు, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ లోని 845 ఎకరాలకు 445 ఎకరాలుములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురులో 502 ఎకరాలకు 232 ఎకరాలు సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ లో 593 ఎకరాలకు 308 ఎకరాలలో సర్వే పూర్తయిందని తెలిపారు మొత్తం ఐదు గ్రామాల్లో 2988 ఎకరాలకు గాను ఇప్పటివరకు 1591 ఎకరాల్లో సర్వే పూర్తిచేయడం జరిగిందన్నారు. మరో వారం పదిరోజుల్లో సర్వే ప్రక్రియను మొత్తం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. చిన్న వివాదాలకు తావులేకుండా రైతుల సమక్షంలోనే క్షేత్రస్థాయిలో భౌతికంగా ఈ సర్వే జరుగుతోందని మంత్రి వివరించారు. ఈ నూతన విధానాల వల్ల భూమి సమాచారం, పారదర్శకత, వివాద పరిష్కారం, భూ యాజమాన్యంలో స్పష్టత వస్తుందని ఫలితంగా రైతులు, గ్రామీణ భూ యజమానులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు

# పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరించిన బిజెపి నాయకులు రావుల శేషగిరి, గిరి వర్ధన్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - జూన్ 15:(నవభూమి ప్రతినిధి)**నియోజక వర్గం పరిధిలో వల్లభాయ్ పటేల్ నగర్ లో వల్లభాయ్ పటేల్ విగ్రహ ఆవిష్కరణ లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరిలి ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షు గరిగ శేఖర్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, 125 డివిజన్ అధ్యక్షులు సాయి నేత, జిల్లా కౌన్సిల్ నెంబర్ పత్తి సతీష్, 128 డివిజన్ అధ్యక్షుడు రాజేష్ చారి 128 డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాజా సదానంద్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి భానుచందర్ వర్మ 128 డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ప్రతాపరెడ్డి రాంరెడ్డి ఎల్ వి రెడ్డి మాణిక్య రెడ్డి రాము కోడి ఆదిత్య తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు





# వాసవి సేవక్ సేవలు రాబోయే రోజుల్లో మరింత పెంచాలి



**కుత్బుల్లాపూర్ - జూన్ 15:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ పార్కులో శ్రీ వాసవి సేవక్ సంఘం ఆధ్వర్యంలో, రమేష్ క్లినిక్ నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరం అత్యంత విజయవంతంగా జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో ప్రతి రోగికి సుమారు 10,000 విలువైన వైద్యపరీక్షలుఉచితంగానిర్వహించడం ఈ కార్యక్రమాన్ని డాక్టర్ రమేష్ ఎంతో నిబద్ధతతో నిర్వహించగా, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి ఇతర ప్రతినిధులు హాజరై శిబిరాన్ని విజయవంతం చేయడంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు. శ్రీ వాసవి సేవక్ బృందం చేస్తున్న సేవా కార్యక్రమాలను వారు ప్రశంసించారు. వాసవి సేవక్ ప్రెసిడెంట్ అల్లాడి మహేష్ టీంను అభినందించారు

# బైక్ షోరూం గ్రాండ్ ఓపెనింగ్

## ఆనంతుల రాజి రెడ్డి నూతన బ్యాటరీ బైక్ షోరూం ముఖ్య అతిధిగా ఎల్‌బి నగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**నాగోల్-నవభూమి:**నాగోల్ ప్రధాన రహదారిలో (నెక్స్ షోరూం పక్కన) ఆనంతుల రాజి రెడ్డి స్థాపించిన అత్యాధునిక బ్యాటరీ బైక్ షోరూం ఘనంగా ప్రారంభమైంది!ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి . ఎమ్మెల్యేతో కలిసి జిట్టా రాజశేఖర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# గురువాయూరప్ప ఆలయ దర్శనం చేసుకున్న మాధవరం రోజా రంగారావు దంపతులు



**కూకట్‌పల్లి, జూన్ 15, (నవభూమి ప్రతినిధి) :** వివాహ వార్షికోత్సవం సందర్భంగా న్యూజెర్సీలోని ప్రసిద్ధ గురువాయూరప్ప ఆలయంలో శ్రీకృష్ణుని దర్శించుకోని, కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావు దంపతులు భగవంతుని ఆశీస్సులు పొందారు. ఈ ప్రత్యేక సందర్భంలో ఆలయ పరిసరాలలో ఆధ్యాత్మికతతో నిండి ఉన్న వాతావరణంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా జరిగిన ఈ దర్శన వేళ, వారిద్దరూ తమ వైవాహిక జీవితాన్ని ధర్మపరంగా, ఆనందంగా కొనసాగించేందుకు శ్రీకృష్ణుని దీవెనలు కోరుకున్నట్లు వారు పేర్కొన్నారు.

# డిప్యూటీ సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన పలువురు మంత్రులు

- ◆శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు
- ◆జన సందోహమైన ప్రజాభవన్
- ◆భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు
- ◆ఉస్మానియా విద్యార్థుల ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 15:**ఆదివారం నాడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజాభవన్ చేరుకుని ఉప ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకంక్షలు తెలిపారు. కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు భారీగా ప్రజాభవన్ కు చేరుకున్నారు. ఉప ముఖ్యమంత్రికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, సీతక్క, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు ప్రజాభవన్ చేరుకుని ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ సినీనటుడు మురళీ మోహన్ సైతం ప్రజాభవన్ చేరుకుని ఉప ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అభిమానులు కేక్ కటింగ్ లు చేయడం, ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంచిపెట్టడం, రక్తదానాలు చేయడం జరిగింది. ఆదివారం ఉదయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఆలయాల నుంచి వచ్చిన వేద పండితులు, అర్చకులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ప్రత్యేకంగా ఆశీర్వాదాలు అందించారు. ప్రజాభవన్ లో వెలిసిన అమ్మవారికి ఉప ముఖ్యమంత్రి దంపతులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో, ఆరోగ్య, ఐశ్వర్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు.

అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు లోకేష్ యాదవ్ తదితరులు ప్రత్యేకంగా ఉప ముఖ్యమంత్రి చిత్రపటంతో రూపొందించిన భారీ కేక్ ను భట్టి విక్రమార్కతో కట్ చేయించారు. అనంతరం అక్కడనుంచి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసేందుకు ఎల్బీ నగర్ నియోజకవర్గంలోని కొత్తపేటలోని విక్టోరియా మెమోరియల్ పాఠశాలకు వెళ్లారు. అక్కడే విద్యార్థులతో కలిసి ఉప ముఖ్యమంత్రి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీ మధు మాష్కీ గౌడ్, ఇతర స్థానిక నేతలు పాల్గొన్నారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గంలోని అన్ని ఆలయాల్లో అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు ఆయన గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు, అర్చనలు పెత్త ఎత్తున నిర్వహించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహరహరం శ్రమిస్తున్న ఉప ముఖ్యమంత్రి ఆయు, ఆరోగ్యాలతో జీవించాలని కార్యకర్తలు భగవంతుడిని ప్రార్థించడం విశేషం. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థిక, విద్యుత్ శాఖలను సర్వసమర్థవంతంగా నిర్వహిస్తున్నారని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా పలువురు కొనియాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమేకాక, సామాజిక తెలంగాణ కోసం ఉప ముఖ్యంత్రి పాటుపడుతున్నారని వారు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. బడుగు బలహీన వర్గాలు, సబ్బండ వర్గాల పురోగతి కోసం అనునిత్యం ముఖ్యమంత్రి తో చర్చిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తున్నారని అన్నారు.

# విద్వేషాలు, ఉద్రిక్తతలే మోదీ ఆయుధాలు




**వనపర్తి-నవభూమి:** విద్వేషాలు ఉద్రిక్తతలే ప్ర ధాని నరేంద్ర మోదీ ఆయుధాలని, బీజేపీ పాలనలో దేశ ప్రతిష్ట దిగజారిందని సీపీ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. నాగ ర్‌కర్నూల్ జిల్లా పాన్‌గల్ మండల పరిధి లోని రేమద్దుల గ్రామంలో ఆదివారం నిర్వ హించిన శిక్షణ తరగతుల ముగింపు సమా వేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ బీజేపీ పాలనపై ప్రజ ల్లో తీవ్ర అసంతృప్తి పెరిగిందన్నారు. పోరా టాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవు తాయని చెప్పారు. కల్తీ విత్తనాలను అరిక ట్టాలని, రైతులకు ఎరువులను సబ్సిడీపై అందించాలని కోరారు. శాంతి చర్చలకు సి ద్ధమని మావోయిస్టులు చెప్పినా వినకుండా కొనసాగిస్తున్న కగార్‌ను వెంటనే నిలిపివే యాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన పోరాడే ఎర్రజెండా పార్టీలను స్థానిక సంస్థ ల ఎన్నికల్లో గెలిపించాలని, అందుకు పార్టీ కార్యకర్తలందరూ సి ద్ధం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమం లో సీపీఎం జిల్లా కా ర్యదర్శివర్గ సభ్యుడు ఎండీ జబ్బార్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బాల్‌రెడ్డి, వెంకటయ్య, మహబూబ్ పాషా, ఆది, నాయకులు వే ణుగోపాల్, దేవేందర్, వెంకటేశ్, రాజేందర్ గౌడ్, రాము, భగత్ తదితరులు పాల్గొన్నారు.

**పేదరికం తీవ్రంగా పెరిగిపోతోంది**

సమాజం సంక్షోభాల భారిని పడి పేదరి కం తీవ్రంగా పెరిగిపోతుందని సీపీఎం రా ష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం లో వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట మండలాల పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతు లు నిర్వహించారు. ఈ సమావేశానికి హాజ రైన ఆయన మాట్లాడుతూ... ప్రపంచంలో పెట్టుబడిదారి సమాజం సంక్షోభంలో 2008 నుంచి కొనసాగుతుందన్నారు. అనంతరం భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర-సీపీఎం విశిష్టత అనే అంశంపై సీపీఎం జిల్లా కార్య దర్శి పుట్ట ఆంజనేయులు తరగతిని బోధిం చారు. ఈ సమావేశంలో సీపీఎం పట్టణ కా ర్యదర్శి పరమేశ్వరాచారి, లక్ష్మి, కురుమయ్య, గంధం మదన్, గట్టయ్య, బీసన్న, బాల స్వామి, ఉమా, నందిమల్ల రాములు, బాల య్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలో పాల్గొన్నరావుల శేషగిరి, గిరి వర్ధన్ రెడ్డి





**కుత్బుల్లాపూర్–జూన్15: (నవభూమిప్రతినిధి)** నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ పరిధిలో ఉషోదయ కాలనీ శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు జరిగే శేఖర్ , జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, గుండురావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ విగ్రహావిష్కరణ




**కుత్బుల్లాపూర్ - జూన్ 15:** (నవభూమి ప్రతినిధి)నియోజకవర్గం 129డివిజన్ సూరారం పరిధిలోని విశ్వకర్మ కాలనీ కమిటీ వారు నూతనంగా ఏర్పాటు చేసిన విరాట్ విశ్వాకర్మ విగ్రహని ఆవిష్కరించిన కుత్బుల్లాపుర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూన్ 15:**(నవభూమి ప్రతినిధి)నియోజకవర్గం 128 డివిజన్ లోని శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన శ్రీ సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ విగ్రహా ఆవిష్కరణ మహొూత్సవ కార్యక్రమంలో రాష్ట్ర చిప్ విప్ శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మీడియా ప్రజల హక్కులు కాపాడాలి

- దేశ ప్రయోజనమే పరమావధి కావాలి
- ఇఫ్లూ వీసీ రాజారావు పిలుపు
- జర్నలిస్టులు, విద్యావేత్తలు కలసి పనిచేయాలి
- జాతీయ విద్యావిధానం అమలుకు బాధ్యత తీసుకోవాలి
- వర్కింగ్ జర్నలిస్టుల జాతీయ సదస్సులో వక్తలు
- జర్నలిస్టు అవార్డు అందుకున్న ఎన్ఎస్ రావు



**హైదరాబాద్ జూన్ 15 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** భావప్రకటన స్వేచ్ఛ ఉన్నప్పటికీ మీడియా ప్రజల హక్కులను కాపాడాలని ఇఫ్లూ వైస్ ఛాన్సలర్ రాజారావు అన్నారు. సంచలనాలకు ప్రాధాన్యమివ్వకుండా సరైన సమాచారాన్ని ప్రజలకు అందించాలని సూచించారు. ఇటీవల ప్రతివిషయాన్నిసంచలనం చేసే ధోరణి పెరిగిందని,సామాజిక మాధ్యమాలు వచ్చిన తర్వాత అసత్యాలు కూడా వ్యాప్తి చెందుతున్నాయన్నారు. ప్రభుత్వం రూపొందించే పథకాలు, పాలసీలపై సమగ్రంగా అవగాహన చేసుకుని ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కూడా పాత్రికేయులపై ఉందన్నారు. జాతీయ విద్యా విధానం–మీడియా పాత్ర అనే అంశంపై వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ఓయూ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్, ఆంధ్రమహిళా సభ కాలేజి ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ శుక్రవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సంయుక్తంగా నిర్వహించిన జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టులు జాతీయ ప్రయోజనాల కోసం కృషి చేయాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ సూచించారు., సీనియర్ పాత్రికేయుడు వల్లీశ్వర్, ఇఫ్లూ పూర్వ డీన్ సుధాకర్, యూనివర్సిటీ బీఎడ్ కాలేజి ప్రిన్సిపల్ రవీంద్రనాథ్ కె.మూర్తి , అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లలిత తదితరులు మాట్లాడారు. సమాజాన్నిచైతన్య పరచడంలో జర్నలిస్టులు, విద్యావేత్తల పాత్ర కీలకమని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ ఇద్దరినీ ఒక వేదికపైకి తీసుకురావడం ద్వారా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ఒక మంచి ఒరవడికి శ్రీకారం చుట్టిందని వారు కొనియాడారు. జాతీయ విద్యావిధానం–2020ను అమలు చేయాల్సిన అవసరాన్ని వారు వివరించారు. దీని గురించి ఉన్న అపోహలను తొలగించాలని జర్నలిస్టులకు సూచించారు. రెండో సెషన్‌లో పలువురు విద్యావేత్తలు జాతీయ విద్యావిధానం, అమలులో ఉన్న సవాళ్లు,పరిష్కార మార్గాలపై అధ్యయన పత్రాలు సమర్పించి ప్రసంగించారు. ఎర్రోజు శ్రీనివాస్, డాక్టర్ రాజారాం, డాక్టర్ రాధిక (పాండిచ్చేరి), ఉపేందర్, డబ్ల్యూజేఐ గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ ప్రసంగించారు. ముగింపు సదస్సులో ప్రముఖ విద్యావేత్త మురళీమనోహర్ కీలకోపన్యాసం చేశారు. డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణాప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కరుణాకర్ తదితరులు ప్రసంగించారు. హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ప్రముఖ పాత్రికేయుడు ఎంవీఆర్ శాస్త్రిలు వీడియో సందేశం పంపారు. జాతీయ విద్యావిధానాన్ని అమలు చేయాల్సిన అవసరముందన్నారు. ఈ అంశంపై సదస్సు నిర్వహించిన వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులను అభినందించారు.

**పాత్రికేయులకు ఉత్తమ పురస్కారాల ప్రదానం**

ఉత్తమ ప్రతిభ కనబరిచిన జర్నలిస్టులకు వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూజేఐ) శుక్రవారం జాతీయ పురస్కారాలను ప్రదానం చేసింది. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మాధ్యమాల్లో పలువురిని ఘనంగా సన్మానించింది. ( డబ్ల్యూజేఐ) జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ, సీనియర్ పాత్రికేయుడు వల్లీశ్వర్, విద్యావేత్త మురళీమనోహర్ తదితరుల చేతుల మీదుగా ఈ పురస్కారాలు అందజేశారు. ప్రముఖ పాత్రికేయుడు, ఆంధ్రభూమి మాజీ సంపాదకులు, రచయిత ఎంవీ ఆర్ శాస్త్రికి జీవన సాఫల్య పురస్కారం ప్రకటించారు. ఇక ప్రింట్ మీడియా కర్నాటి లక్ష్మీనారాయణ (ఎడిటర్), ఎన్ ఎస్ రావు (పరిశోధనాత్మక కథనం),మణికుమార్, చర్ల (మానవీయ కథనం), అయోధ్య రామయ్య ( గ్రామీణ), శ్రీధర్ (ఫొటో గ్రాఫర్), ఆర్.మహేందర్ (లే ఔట్ ఆర్టిస్ట్), డా.భాస్కరయాదవ్ (కాలమిస్ట్), ఆసరి రాజు (ఉపసంపాదకుడు) లకు అవార్డులు అందజేశారు. ఎలక్ట్రానిక్ మీడియా నుంచి , డి.శ్రీనివాస్ (ఔట్‌పుట్ ఎడిటర్–టీవీ9),తేజ ( రిపోర్టర్–99 టీవీ), సురేశ్‌రెడ్డి (సబ్ ఎడిటర్, వీ6), అనిల్ (గ్రాఫిక్స్–టీవీ5), నిమ్మగడ్డ సింధూర (యాంకర్ టీ న్యూస్), చంద్రిక ( న్యూస్ హెూస్ట్, ఏబీఎన్)లకు పురస్కారాలు ఇచ్చారు. రమేశ్ వైట్ల (ఇన్‌పుట్ ఎడిటర్, ఎన్‌టీవీ)కు అవార్డు ప్రకటించారు. డిజిటల్ మీడియా నుంచి రాకేశ్, భరత్ ( ఇంటర్వ్యూయర్, జీ న్యూస్)లకు అవార్డులు ప్రదానంచేశారు.

## ఘనంగా మందులపు సాయిబాబా చౌదరి పుట్టినరోజు వేడుకలు



**కూకట్‌పల్లి, జూన్ 15 (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి సర్దార్ పటేల్ నగర్, కె పి హెచ్ బి కాలనీ లో మందులపు సాయిబాబా చౌదరి పుట్టినరోజు వేడుకలను ఆదివారం వారి నివాసం నందు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, రాజకీయ నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి విలేకరులు తెల్ల హరికృష్ణ, దాసరి రాహుల్ ప్రదీప్, రంజిత్, బుల్లెట్ రవి, ఈప్ప రాకేష్, మహేష్, మారుతి సాగర్, శ్రీనివాస్, అనిల్ కుమార్, నూతలపాటి శ్రీనివాస్, సతీష్ నాయుడు, హరి కుమార్, కళ్యాణ్, శంకర్, కోటేశ్వర్, ఆనందరావు, లక్ష్మి, నాగమణి, సైదులు తదితరులు పాల్గొని శాలువతో సత్కరించి, పూల మాలలు వేసి, పూల మొక్కలను అందించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.

## అమోర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**కూకట్‌పల్లి, జూన్ 15, (నవభూమి ప్రతినిధి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి పటేల్ కుంట పార్కు దగ్గర అమోర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, తదితర వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా అమోర్ హాస్పిటల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గోపికృష్ణ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. వైద్యుల సూచనల మేరకు తగిన మందులు వాడాలనీ పోషక విలువలున్న ఆహారం తీసుకొని, ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ఇలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి సరైన అవగాహన కలిగి ఉండాలని కలిగి ఉండాలన్నారు. సరైన సమయం లో వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు సరైన మందులు వాడితే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని వారు తెలిపారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్



**కూకట్‌పల్లి, జూన్ 15 (నవభూమి ప్రతినిధి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బేగంపేటలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానంపై ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయన అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్ రమేష్, విజయ గణపతి దేవాలయ కమిటీ చైర్మన్ రాకేష్, రమాదేవి, నరేష్, భరత్ వంశీ, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్ బేకర్స్ ఘనంగా ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథులుగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 14 జూన్ :** హయత్ నగర్ డివిజన్ పాత రోడ్ లో ఎంఆర్ బేకర్ స్ ఘనంగా ప్రారంభోత్సవం జరిగినదని నిర్వాహకులు మహమ్మద్ హాసన్, ఇస్మాయిల్ తెలియజేశారు. ముఖ్య అతిథులుగా నవజీవన్ రెడ్డి హాజరై అతని చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేయనైనది. అని తెలియజేశారు, కార్పొరేటర్ మాట్లాడుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతంలో బేకరీ నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు సరసమైన ధరలకు ఈ పరిసర ప్రాంతాల వినియోగదారులకు, సరసమైన ధంలకు అందించాలని కోరారు నిర్వాహకులు మాట్లాడుతూ మా బేకరీ ప్రత్యేకతలు బర్తడే కేక్ డబల్ కామెట్ కుర్మానికా మీటా శుభకార్యములకు ఆర్డర్లపై స్వీట్స్ సప్లై చేయబడును అందుబాటు ధరలో అందించడమే మా ప్రత్యేకత అని తెలియజేశారు ప్రారంభోత్సవంలో బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఫాదర్స్ డే సందర్భంగా ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ



**పఠాన్ చెరు - నవభూమి:** ప్రతినిధినేడు ఫాదర్స్ డేను పురస్కరించుకుని, పటాన్‌చెరు మాజీ జడ్పీటీసీ మరియు లయన్స్ క్లబ్ చైర్‌పర్సన్ మాదిరి జైపాల్ ముదిరాజ్ తో కలిసి ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ తమ స్వగృహంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం తండ్రుల స్ఫూర్తితో ప్రజాసేవ చేయాలన్న సంకల్పానికి ప్రతిబింబంగా నిలిచింది. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ తండ్రులు కేవలం కుటుంబానికి మాత్రమే కాదు, సమాజానికీ మార్గదర్శకులుగా నిలుస్తారు. వారి సేవా భావాన్ని గుర్తుచేసుకుంటూ, మహిళలకు చీరలు పంపిణీ చేయడం ద్వారా వారిపట్ల గౌరవాన్ని వ్యక్తపరిచాం అని తెలిపారు. అదే విధంగా, ఎండీఆర్ ఫౌండేషన్ తరపున రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు వెల్లడించారు.

# వివేకానందనగర్‌లో ఘనంగా బస్తీ చలో కార్యక్రమం

- స్థానిక ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్న నేతలు
-మోదీ పాలనలో అభివృద్ధి వివరించిన శక్తి కేడర్ నాయకులు





**కూకట్ పల్లి, జూన్ 15 (నవభూమి ప్రతినిధి) :** వివేకానంద నగర్ (122వ డివిజన్) పరిధిలో ఆదివారం సుమిత్రనగర్ కాలనీలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించబడింది. డివిజన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్. వంశీ రెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వ్యాస శక్తి కేంద్రం ఇంచార్జ్ లలితా రెడ్డి, శక్తి కేంద్ర ప్రముఖ నామాల శ్రీనివాస్, ప్రభావి శ్రీహరి యాదవ్, బూత్ అధ్యక్షులు హరిప్రియ, దత్తాత్రేయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రస్తుతమున్న సమస్యలపై స్థానికులను వ్యక్తిగతంగా కలసి వారికి ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ అసమర్థంగా ఉండడం, వృద్ధాప్య పెన్షన్లు పొందడంలో ఎదురవుతున్న సమస్యలు, రేషన్ కార్డుల జారీకి సంబంధించి జరుగుతున్న ఆలస్యం వంటి అంశాలపై ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి ఆవేదనలను తెలుసుకున్నారు. అనంతరం దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 11 సంవత్సరాల పాలనలో దేశం సాధించిన పురోగతిని, అమలైన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను కాలనీవాసులకు వివరించారు. ప్రధాని నాయకత్వంలో భారత్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, పేదల అభివృద్ధికి అనేక పథకాలు తీసుకొచ్చారని వివరించారు. ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని, మరింత బలమైన పాలన కోసం మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ డివిజన్ ప్రధాన కార్యదర్శులు రేపన్ రాజు, కె. వేణు ధన్యవాదాలు తెలిపారు.

# బొల్లారంలో నూతన పోలీస్ స్టేషన్‌కి శంకుస్థాపన

- రూ.3 కోట్ల 50 లక్షలతో బొల్లారం పోలీస్ స్టేషన్
- బొల్లారం పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన
- ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి









**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి:** ఆధునిక వసతులతో పటాన్ చెరు నియోజకవర్గంలో మోడల్ పోలీస్ స్టేషన్లు నిర్మిస్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 248 లో ఒక ఎకరా స్థలంలో హెట్రో లేబరేటరీస్ సౌజన్యంతో మూడు కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన మోడల్ పోలీస్ స్టేషన్ పనులకు ఆదివారం ఉదయం మెదక్ ఎంపీ రఘునందన్ రావు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఐజి సత్యనారాయణ గౌడ్, జిల్లా ఎస్పీ పరితోష్ సంతోష్ కుమార్ లతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మినీ ఇండియాగా పేరొందిన పటాన్ చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్లను ఆధునీకరిస్తున్నామని తెలిపారు. మండల కేంద్రమైన గుమ్మడిదల లోను హెట్రో లేబరేటరీస్ సౌజన్యంతో రెండు పోట్లా 50 లక్షల రూపాయలతో మోడల్ పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అమీన్ చెరు, పటాన్ చెరు, కొల్లూరు, పోలీస్ స్టేషన్లను పునర్నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతో పూర్తి స్థాయి వసతులతో వీటిని నిర్మిస్తున్నామని తెలిపారు. నిరు పేద, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు నివసించే పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలతో పాటు సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. పటాన్ చెరు నియోజకవర్గంలో సామాజిక సేవా కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న హెట్రో లేబరేటరీస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి, పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్, హెట్రో లేబరేటరీస్ డైరెక్టర్ జి. మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రవి బాబు, సిఐలు వినాయక్ రెడ్డి, రవీందర్ రెడ్డి, స్వామి గౌడ్, నరేష్, నయిమొద్దీన్, లాలు నాయక్, బొల్లారం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, చంద్రా రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అనిల్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, హెట్రో సిబ్బంది, పోలీస్ సిబ్బంది, బొల్లారం స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్‌లో బీటెక్ విద్యార్థి అదృశ్యం



**ఘట్‌కేసర్-నవభూమి:** బీటెక్ విద్యార్థి అదృశ్యమైన ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాల సమీపంలో నివాసముంటున్న ఇస్లావత్ రాహుల్(21) మున్సిపాలిటీ పరిధి అంకుషాపూర్‌లోని ఏసీఈ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ 3వ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల14న ఎలాంటి సమాచారం లేకుండా తన రూమ్ నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతని తండ్రి ఇస్లావత్ మల్లేష్ బంధుమిత్రులు, ఇతర ప్రాంతాలలో వెతికినా ఫలితం లేకపోవడంతో ఘట్‌కేసర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. అదృశ్యమైన విద్యార్థి తండ్రి మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. అదృశ్యమైన వ్యక్తి సమాచారం తెలిసినవారు సాయికుమార్ ఎస్సై 87125 80183, ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ 87126 62705కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## బ్యాడ్మింటన్ పోటీలు క్రీడాకారుల్లో పోటీ తత్వం, నైపుణ్యాన్ని పెంచుతాయి :

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

### క్రీడలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల అందజేత





**కుత్బుల్లాపూర్ - జూన్ 15:(నవభూమి ప్రతినిధి)**సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్ నాయక్ నగర్ ఇండోర్ స్టేడియం నందు గత రెండు రోజులుగా ఏస్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. క్రీడలు క్రీడాకారుల్లో పోటీ తత్వం, మరింతనైపుణ్యాన్ని పెంపొందిస్తాయని ఆధునిక యాంత్రిక జీవితంలో ప్రతి ఒక్కరూఏదో ఒకక్రీడనుఅలవర్చుకుంటేనే మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వంపెంపొందుతున్నారు. అనంతరం ప్లాటినం విభాగం, గోల్డ్ విభాగాలలో విజేతలుగా నిలిచిన చంద్రబాబు, దిలీప్, చంద్ర గోపి, ఎస్వీఎల్ ప్రసాద్, స్వామి, రామంత్, అశోక్, జీవన్ లతో పాటు రన్నరప్ గా నిలిచిన శ్యామ్, భరత్, భరత్, జితేంద్ర, ప్రసాద్, అశోక్, కన్న, జ్యోతిర్మయి లతో పాటు తృతీయ, నాల్గవ స్థానం సాధించినక్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి.హేమలతా సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఏవి శేషా చారి, భాస్కర్ రెడ్డి, అనిల్, ఎస్.ఆర్. నాయక్ నగర్ , అపురూప కాలనీ, మోడీ బిల్డర్స్, జనప్రియ అపార్ట్మెంట్ లకు కార్యవర్గ సభ్యులు రమణ, రామకృష్ణ, సత్యనారాయణ, గణేష్, పూర్ణచందర్ గుప్తా, మహేష్, దుర్గా ప్రసాద్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించండి

### సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి జయంత్ చౌదరి సూచన

**హైదరాబాద్: నవ భూమి ప్రతినిధి జూన్ 15:** నేను కూడా ఆరాష్ట్రంలో వీఎఫ్ఎక్స్, గేమింగ్, ఆడియో విజువల్స్ రంగాలకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో కేంద్ర మంత్రి జయంత్ చౌదరి ఆదివారం సమావేశమయ్యారు. ఐటీఐ విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఉపయోగపడుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. తాము ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేసి.. దానిని ఐటీఐలను అనుసంధానిస్తామని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి తెలియజేశారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంపై ముఖ్యమంత్రిని కేంద్ర మంత్రి అభినందించారు. జాతీయ నైపుణ్య శిక్షణ కింద యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఐటీఐలన్నింటికి ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని కేంద్ర మంత్రి సీఎంను కోరారు. ఐటీఐల్లో సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం వెంటనే అధికారులను ఆదేశించారు. ఆధునిక పరిశ్రమ అవసరాలకు తగినట్లు కాలానుగుణంగా ఐటీఐల్లో సిలబస్‌ను అప్‌గ్రేడ్ చేయాలని.. ఇందుకోసం ప్రత్యేక కమిటీ నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సీఎంవో పరిశ్రమలు, పెట్టుబడుల విభాగం సీఈవో జయేశ్ రంజన్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్దన్ రెడ్డి, కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

### పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి:**పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం గ్రామంలో గల మహిధర లగ్జూరియా కాలనీలో నూతనంగా నిర్మించనున్న శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం కాలనీలో నూతనంగా నిర్మించిన క్లబ్ హౌస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోచారం గ్రామ పరిధిలో 700 గృహాలతో అత్యాధునిక వసతులతో గేటెడ్ కమ్యూనిటీ ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. కాలనీకి మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించాలన్న కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు.. త్వరలోనే సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మంచినీరు అందిస్తానని హామీ ఇచ్చారు. కాలనీ సమీపంలో గల డంపింగ్ యార్డ్ తరలించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి సైతం సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ఏర్పాటు అవుతున్న నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహీధర ప్రాజెక్ట్స్ సీఎండి ప్రశాంత్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ జగన్, మాజీ ఎంపీటీసీ బిక్షపతి, ముత్తంగి పిఎసిఎస్ అధ్యక్షులు బిక్షపతి, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు స్వాతి రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** కుల సంఘాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం తెల్లాపూర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మరనాత చర్చికి 80 గజాలు, నాయి బ్రాహ్మణ సంఘానికి కొమరం భీమ్ కాలనీలో 150 గజాల స్థలాలను కేటాయిస్తూ ఆయా సంఘాల అధ్యక్షులకు ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఇచ్చిన హామీ మేరకు వీటిని అందజేసినట్టు తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా కుల సంఘాల బాధ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోమిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, వెలిమెల పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ప్రభుత్వ ప్లీడర్ ప్రభు, రాగం దేవేందర్ యాదవ్, లచ్చిరామ్ నాయక్, బాబ్జి, శ్రీశైలం, నాగరాజు, శ్రీకాంత్, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కరాటే బ్లాక్ బెల్ట్ పోటీలు

### ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ట్రోఫీ అందజేసిన కాట శ్రీనివాస్ గౌడ్




**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి:** అమీన్ మున్సిపల్ పరిధిలోని గండిగూడెం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేశ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ షాలిన్ కుంగ్ ఫు మరియు కరాటే లయన్ వారియర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సమక్షంలో మొదటి బ్లాక్ బెల్ట్ అవార్డుల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కుంగ్ ఫు కరాటేలో వివిధ స్వీయ రక్షణ ప్రదర్శనలు నిర్వహించి, తమ నైపుణ్యాన్ని చూపించారు. కాట శ్రీనివాస్ గౌడ్ విద్యార్థుల ప్రదర్శనను ఆసక్తిగా వీక్షించి, వారిని ప్రత్యేకంగా అభినందించారు. బ్లాక్ బెల్ట్ విజయం సాధించిన విద్యార్థులకు ట్రోఫీలు సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ఇలాంటి శిక్షణలు విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడతాయి. ప్రత్యేకంగా బాలికలకు స్వీయ రక్షణలో ఇది ఎంతో అవసరం. తమను తాము కాపాడుకోవడానికి మార్షల్ ఆర్ట్స్ శక్తిని, ధైర్యాన్ని అందిస్తుంది. ప్రతి విద్యార్థి ఇలా ప్రావీణ్యం సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. అందరికి అభినందనలు తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమాలను ప్రతి గ్రామ స్థాయిలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై మంత్రి క్లారిటీ..



**హైదరాబాద్ జూన్ 15 నవభూమి** హైదరాబాద్‌లో తొలిదశలో 52,500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ వివరాలు తెలిపారు. ముంబై తరహాలో మురికివాడలను అభివృద్ధి చేయనున్నారు. సొంత స్థలాలున్న వారికి తొలుత ప్రాధాన్యత ఇస్తారు. జీం3 విధానంలో గృహాలు నిర్మిస్తారు. ఇది పట్టణ పేదల సొంతింటి కలను నెరవేరుస్తుంది. గత ప్రభుత్వ 2బీహెచ్‌కే పథకంలోని లోపాలను సరిదిద్దుతూ.. పారదర్శకతతో పథకాన్ని అమలు చేస్తారు. ఈ ప్రాజెక్ట్ మౌలిక సదుపాయాలు, జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తుంది. హైదరాబాద్ మహానగరంలో దీర్ఘకాలంగా పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలిదశలో నగరంలో 52,500 గృహాలను నిర్మించనున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ బృహత్తర ప్రాజెక్ట్ నగర నివాసితుల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరచడమే కాకుండా, పట్టణ పేదల ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన చర్యగా నిలుస్తుంది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఇచ్చిన హామీలలో ఒకటైన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగం.

హైదరాబాద్‌లోని మురికివాడల రూపురేఖలను సమూలంగా మార్చడానికి ప్రభుత్వం ఒక వినూత్న ప్రణాళికతో ముందుకు వస్తోంది. ముంబైలో విజయవంతంగా అమలు చేస్తున్న మురికివాడల అభివృద్ధి నమూనాతో నగరంలోని ఈ ప్రాంతాలను పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విధానంలో, నివాసితులను వేరే ప్రాంతాలకు తరలించకుండా, ప్రస్తుత స్థలంలోనే బహుళ అంతస్తుల భవనాలను నిర్మించి, వారికి ఆధునిక గృహాలను కేటాయిస్తారు. ఇది ప్రజల జీవనశైలిలో గణనీయమైన మార్పును తేస్తుంది.

ఈ ప్రాజెక్టులో భాగంగా.. తొలిదశలో స్థలాలున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అంటే, సొంత స్థలం కలిగిన పేదలకు ముందుగా ఇళ్లు కేటాయిస్తారు. నగరంలో ఇళ్ల నిర్మాణాలు జీం3 (గ్రౌండ్ ప్లస్ మూడు అంతస్తులు) విధానంలో చేపడతారు. ఈ పద్ధతి ద్వారా తక్కువ స్థలంలో ఎక్కువ కుటుంబాలకు వసతి కల్పించవచ్చు. ఇది హైదరాబాద్ వంటి జనసాంద్రత అధికంగా ఉన్న నగరానికి అత్యంత ఆవశ్యకం. ఈ G%+3 నమూనా భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో భూమి కొరతను అధిగమించడంలో సహాయపడుతుంది.

గతంలో అమలు చేసిన గృహ నిర్మాణ పథకాలు.. ఉదాహరణకు బీఆర్ఎస్ ప్రభుత్వ 2బీహెచ్‌కే పథకం, అనేకమంది అర్హులకు చేరలేదనే విమర్శలున్నాయి. లబ్ధిదారుల ఎంపిక, నిర్మాణ వేగం వంటి అంశాలపై ప్రజల నుంచి అసంతృప్తి వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మరింత పారదర్శకంగా, అర్హులైన అందరికీ చేరువయ్యేలా రూపొందించింది. ఈ 52,500 ఇళ్ల నిర్మాణం ద్వారా నగరంలో నివసిస్తున్న అసంఖ్యాక పేదల సొంతింటి కలను నెరవేరుస్తామని.. వారికి సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసాన్ని అందిస్తామని ప్రభుత్వం హామీ ఇస్తోంది.

ఈ గృహ నిర్మాణ కార్యక్రమం కేవలం భవనాలను అందించడమే కాదు.. ఇది సామాజిక న్యాయానికి, పట్టణ పేదల సాధికారతకు చిహ్నంగా నిలుస్తుంది. మురికివాడల అభివృద్ధి ద్వారా పారిశుధ్యం, విద్యుత్, తాగునీరు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలను కూడా మెరుగుపరుస్తారు. ఇది నగరంలో ఆరోగ్యకరమైన, సురక్షితమైన జీవన వాతావరణాన్ని సృష్టిస్తుంది. ప్రభుత్వ ఈ చర్య, ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందే దిశగా ఒక కీలకమైన అడుగు. నగరంలోని ప్రతీ ఒక్కరికీ గౌరవప్రదమైన నివాసం ఉండేలా చూడటమే తమ ధ్యేయమని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

# వివేకానంద నగర్‌లో ఘనంగా నూకాంబిక అమ్మవారి ఉత్సవాలు

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్‌పల్లి, జూన్ 15 (నవభూమి ప్రతినిధి) :** వివేకానంద నగర్‌లోని వి.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో నూకాంబిక అమ్మవారి నృత్య, కోలాట మహోత్సవాలు, లలిత సహస్రనామ పారాయణ కార్యక్రమాలు ఆదివారం వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉత్సవాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ప్రముఖ అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై అమ్మవారి దివ్య దర్శనాన్ని పొందారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ...ఆధునిక జీవనశైలిలో వేలాదిమంది ఈ ఉత్సవాల్లో పాల్గొనడం గర్వకారణం అన్నారు. కోలాటాలు, పోతరాజుల విన్యాసాలు, లలితా సహస్ర నామాలాపనలతో ఈ ప్రాంగణం భక్తి రసంతో కళకళలాడింది. ఇది మన సంస్కృతి గొప్పదనానికి నిదర్శనం అని భవిష్యత్తులో ఇలాంటి ఉత్సవాలు మరింత వైభవంగా జరగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. కమిటీ సభ్యులు అతిథికి ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన కోలాట నృత్యాల్లో ప్రతిభను చాటుతూ ఆడపడుచులు సమాజానికి సేవలందిస్తున్న తీరు స్ఫూర్తిదాయకమని, కళను కాపాడుతూ వస్తున్న మహిళలను వేదికపై సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావును కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక మహిళలు, కుటుంబాలు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ తరఫున

# కేంద్ర మంత్రికి వినతిపత్రం

**సేంద్రియ - ప్రకృతి వ్యవసాయానికి జాతీయ స్థాయిలో ప్రోత్సాహం ఇవ్వాలని కేంద్రాన్ని కోరిన కౌన్సిల్ నాయకులు**









**హైదరాబాద్, జూన్ 15 (నవభూమి ప్రతినిధి) :**సమాజ ఆరోగ్యం, భూమి సారత మరియు పర్యావరణ పరిరక్షణ కోసం అత్యవసరంగా సేంద్రియ - ప్రకృతి వ్యవసాయాన్ని దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో, కౌన్సిల్ అధ్యక్షుడు ఎస్.సీ.హెచ్. రంగయ్య, జాతీయ సలహాదారు డాక్టర్ లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు ఆదివారం నాడు కేంద్ర స్కిల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి జయంత్ సింగ్‌ని హైదరాబాదు లోని కవాడిగూడలో కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,"ఇప్పటి రసాయన వ్యవసాయ విధానాల వలన భూమి సారత తీరిపోతోంది. పంటల పోషక విలువలు తగ్గిపోతున్నాయి. మానవ ఆరోగ్య ప్రమాణాలు తీవ్రమైన ప్రభావానికి లోనవుతున్నాయి. భవిష్యత్ తరాలకు భూమి మీద జీవించడానికి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి" అని గంభీరంగా తెలిపారు. కేంద్ర మంత్రిని కలిసిన తర్వాత వారు మీడియాతో మాట్లాడుతూ:"ప్రతి కుటుంబాన్ని ఒక చిన్న స్థాయిలో అయినా సేంద్రియ - ప్రకృతి వ్యవసాయ భాగస్వామిగా మార్చే విధంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలి. గ్రామీణ, పట్టణ, ఆదివాసీ ప్రాంతాల్లో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, సబ్సిడీలు, ఉచిత బీజాలు, ఎరువుల తయారీ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో ప్రస్తావించాము."

**అలాగే వారు పేర్కొన్న ముఖ్యాంశాలు ఇవే:**

- ప్రతి కుటుంబానికి ఒక తోట – One Family - One Organic Plotకాన్సెప్ట్ ను అభివృద్ధి చేయాలి.
- కేంద్ర ప్రభుత్వం సేంద్రియ-ప్రకృతి మిషన్‌ను శాతం 100 రాయితీతో ముందుకు నడిపించాలి.
- ఈ విధానం వల్ల భూమి రక్షణ, జల వనరుల పరిరక్షణ, ఆహార నాణ్యత పెంపు, ఆర్థిక స్వావలంబన సాధ్యపడుతుంది.
- యువతకు ఈ రంగంలో ఉద్యోగ అవకాశాలు, స్టార్ట్‌అప్స్ ద్వారా సామాజిక వ్యవసాయ శిక్షణ కల్పించాలి.

ఈ కార్యక్రమం సందర్భంగా రాష్ట్రంలో రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ తెలంగాణ శాఖ కార్యాలయాన్ని కేంద్ర మంత్రి జయంత్ సింగ్ ప్రారంభించారు. ఈ కార్యాలయ ప్రారంభోత్సవంలో రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్ గారి ఆధ్వర్యంలో పలువురు పర్యావరణవేత్తలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. వీరి వినతికి కేంద్ర మంత్రి జయంత్ సింగ్ సానుకూలంగా స్పందించి, సంబంధిత మంత్రిత్వ శాఖలతో చర్చించి కేంద్ర వ్యవసాయ మంత్రికి అంశాన్ని వివరంగా తెలియజేస్తానని హామీ ఇచ్చినట్టు కౌన్సిల్ ప్రతినిధులు తెలిపారు.